**పత్రికా ప్రకటన** **తేది.17.06.2021**

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కె.చంద్రశేఖర్ రావు గారి ఆదేశాల మేరకు , ప్రభుత్వ ఆసుపత్రుల పనితీరును విశ్లేషించి మెరుగుపరచేందుకు ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం గురువారం బి.ఆర్.కె.ఆర్. భవన్ లో ఆర్థిక శాఖామాత్యులు శ్రీ టి.హరీశ్ రావు అధ్యక్షతన ప్రాధమిక సమావేశం జరిగింది.

ప్రభుత్వ వైద్య రంగంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సదుపాయాలు , అందిస్తున్న వైద్య సేవలు గురించి కమిటీ కూలంకషంగా చర్చించింది. పేద ప్రజలకు ప్రభుత్వ సాధారణ వైద్య సేవలతో పాటు ప్రత్యేక వైద్య చికిత్సలను మరింత చేరువ చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులతో కమిటీ చర్చించింది.

ఈ సమావేశంలో కేబినెట్ సబ్ కమిటీ సభ్యులు పశుసంవర్ధక శాఖామాత్యులు శ్రీ తలసాని శ్రీనివాస్ యాదవ్ , విద్యుత్ శాఖామాత్యులు శ్రీ జి.జగదీశ్ రెడ్డి, ఎక్సైజ్ శాఖామాత్యులు శ్రీ వి.శ్రీనివాస్ గౌడ్ , రోడ్లు భవనాలు శాఖామాత్యులు శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి, విద్యా శాఖామాత్యులు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు శ్రీమతి సత్యవతి రాథోడ్ లతో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సోమేశ్ కుమార్ , వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ రిజ్వీ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. రమేష్ రెడ్డి, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ డా.జి.శ్రీనివాస్ రావు , ముఖ్యమంత్రి కార్యాలయ ఓఎస్ డి డా. గంగాధర్ , టిఎస్ఐఐసి ఎండి శ్రీ చంద్రశేఖర్ రెడ్డి, , KNRUHS VC డా.కరణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

---

జారీచేసినవారు కమీషనర్, సమాచార పౌరసంబంధాల శాఖ, తెలంగాణ ప్రభుత్వం